COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 27.09.2021

# ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తల అరెస్టులను ఖండిస్తున్నాం
# మేడ్చల్‌లో లాఠీఛార్జీ హేయమైన చర్య
## భారత్‌బంద్‌ను విజయవంతం చేసిన ప్రజలకు అభినందనలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ రోజు రాష్ట్ర వ్యాపితంగా జరిగిన భారత్‌బంద్ నిరసన కార్యక్రమాలను అణచాలని టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, చుట్టు ప్రక్కల ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ బంద్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపినా, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తటస్థంగా ఉన్నది. ఆందోళనకారులు ఇళ్ళల్లోంచి బయటకు రాకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లల్లో నిర్బంధించి నిరంకుశంగా ప్రవర్తించింది. వేలాది మంది సీపీఐ(ఎం) మరియు ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేసింది. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములుతో పాటు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, చుక్క రాములు, జాన్‌వెస్లీ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, మండల నాయకులను కూడా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లలో పెట్టారు.

మేడ్చల్‌లో జరిగిన లాఠీఛార్జీలో నర్సింహరావు, ప్రశాంత్ అనే విద్యార్థినాయకులను పోలీస్‌లు తీవ్రంగా గాయపర్చడమే కాకుండా, ఆందోళనకారులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసారు. ప్రజా వ్యతిరేక విధానాలు మరియు రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అవకాశవాదంతో వ్యవహరిస్తున్నది. కోఠి నుండి జరగాల్సిన ప్రతిపక్ష పార్టీల ర్యాలీని భగ్నం చేసి, నంద్యాల నరసింహారెడ్డి, ఎం శ్రీనివాస్, సోమయ్యతో పాటు సీపీఐ మరియు ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులతో పాటు జిల్లాల కార్యదర్శులు, నాయకులు, పార్టీ-ప్రజాసంఘాల కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ పేరుపేరున సీపీఐ(ఎం) అభినందనలు తెలియజేస్తున్నది. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

భారత్‌బంద్‌లో భాగంగా మేడ్చల్ జిల్లా ఉప్పల్ డిపో వద్ద జరిగిన నిరసన ప్రదర్శన, సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం మరియు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను అధాని,అంబానీలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కారు పన్నాగం పన్నిందని పేర్కొన్నారు. రైతులు తమ హక్కుల కోసం దీక్షలు చేస్తుంటే మోడీ సర్కారు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే విమానాశ్రయాలు, ఆర్టీసీ, బీఎస్ఎన్ఎల్, ఓడరేవులు, నౌకాశ్రయాలు ఇలా ప్రభుత్వ ఆస్తులన్నింటినీ తెగనమ్మి రూ.6 లక్షల కోట్లు సేకరించేందుకు మోడీ సర్కారు సిద్ధమైందని అన్నారు. ఈ దేశంలోని 130 కోట్ల మంది ప్రజలకు కరోనా వాక్సిన్ అందించేందుకు సుమారు 260 కోట్ల వాక్సిన్లు అవసరమున్నాయని కానీ అంత మొత్తంలో వాక్సిన్‌లు అందడం లేదని వాపోయారు. దేశంలో సుమారు 50-60 కంపెనీలు వాక్సిన్ తయారు చేసే సామర్థ్యం కలిగి ఉన్నా కేవలం భారత్ బయోటెక్, సిరమ్ ఇన్స్టిట్యూట్‌లకు మాత్రమే తయారీ అవకాశమిచ్చారని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించిన కేసీఆర్ ప్రభుత్వం నేడు మోడీ సర్కారు కు తలొగ్గి మళ్ళీ మాట మార్చిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటాలు సాగిస్తామని తెలిపారు.

**బాబూరావు**
**ఆఫీస్ కార్యదర్శి**